తెలంగాణ
# వెన్నెల వాక్కు
జాతీయ దినపత్రిక
TELANGANAVENNELA WAKKU
TGTEL/25/A0871

తెలంగాణ వెన్నెల వాక్కు జాతీయ దినపత్రిక TELANGANAVENNELA WAKKU TGTEL/25/A0871
విలేకరులు కావలెను
ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ శరవేగంగా రాజకీయ పరిస్థితులపై వాస్తవ కథనాలు అందిస్తూ అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిన తెలంగాణ వెన్నెల వాక్కు లో రాష్ట్ర వ్యాప్తంగా స్టాఫర్లు, ఆర్సీ ఇంచార్జీలు, మండల రిపోర్టర్లు కావలెను. అనుభవజ్ఞులకు ప్రాధాన్యం.. కొత్త వారికి ప్రోత్సాహం
మీరు పని చేయాలనుకుంటున్న కేంద్రాల్లో ఖాళీల వివరాల కోసం
7386173123 నంబర్‌ను సంప్రదించండి..
డి. యోగేష్ కుమార్, సీఈవో

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక :17 01-08- 2026 శనివారం పేజీలు: 4 వెల:03/-

# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు: ఐదేళ్లు 'పీఎం కిసాన్' పొడిగింపు.. 'సూర్య సరోవర్' యోజనకు ఆమోదం!



న్యూఢిల్లీ బ్యూరో
భారతదేశ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయ రంగాన్ని మరియు పునరుత్పాదక ఇంధన రంగాన్ని పరుగులు తీర్పే దిశగా కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయాలను తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ (క్యాబినెట్) సమావేశంలో దేశ పురోగతికి ఊతమిచ్చే పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది. ఈ సమావేశంలో వ్యవసాయం, స్వచ్ఛ ఇంధనం, క్రీడలు మరియు ఇంధన అన్వేషణ వంటి విభిన్న రంగాలకు సంబంధించి రూ. 4.50 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పచ్చజెండా ఊపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయాలు ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

పీఎం కిసాన్ పథకం మరో ఐదేళ్లు పొడిగింపు
దేశంలోని కోట్లాది మంది రైతులకు అత్యంత లబ్ధి చేకూరుస్తున్న 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' (ాపీ-ఖ×ూాచీ) పథకాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగిస్తూ కేంద్ర క్యాబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా అందించే రూ.6,000 ఆర్థిక సాయం ఈ పొడిగింపు ద్వారా రాబోయే ఏళ్లలోనూ నిరంతరాయంగా 2

# ఇరాన్‌కు చైనా క్షిపణుల రవాణా ప్రచారం.. స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్!

వాషింగ్టన్ న్యూస్
అంతర్జాతీయ –రాజకీయ రంగంలో తీవ్ర ఉత్కంఠ రేపుతున్న ఇరాన్ ఆయుధ సంపత్తి వ్యవహారంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌కు చైనా తయారీ వైమానిక రక్షణ క్షిపణులు సరఫరా అవుతున్నాయన్న ప్రచారాన్ని ఆయన ప్రాథమికంగా తోసిపుచ్చారు. చైనా లేదా రష్యా దేశాలు ఇరాన్‌కు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆయుధ సహాయం అందిస్తున్నాయని తాను భావించడం లేదని పేర్కొన్నారు.

రాయిటర్స్ సంచలన కథనం:
ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ 'రాయిటర్స్' ప్రచురించిన ఒక ప్రత్యేక కథనం ప్రకారం.. చైనా తయారు చేసిన భుజంపై మోసుకెళ్లే అత్యంత ఆధునిక వైమానిక రక్షణ క్షిపణులు (మ్యాన్‌ప్యాడ్స్ – ీూూచీూాణూ) ఇరాన్‌కు సరఫరా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడైంది. ఈ క్షిపణులను పాకిస్థాన్ భూభాగం మార్గంగా (ట్రాన్సిట్ రూట్) ఇరాన్‌కు చేరవేసేందుకు రహస్య ప్రణాళిక రూపుదిద్దుకుందని మూడు భద్రతా వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ పేర్కొంది.



ఈ మ్యాన్‌ప్యాడ్స్ ఇరాన్ చేతికి చిక్కితే.. ఆ ప్రాంతంలో మోహరించిన అమెరికా యుద్ధ విమానాలు, మిలిటరీ హెలికాప్టర్లు మరియు నిఘా డ్రోన్లకు తీవ్రమైన ప్రతిబంధకంగా మారే ప్రమాదం ఉందని రక్షణ రంగానికి చెందిన నిపుణులు హెచ్చరించారు.

చైనా, పాకిస్థాన్‌ల ఖండన:
అయితే, రాయిటర్స్ ప్రచురించిన ఈ కథనాన్ని చైనా మరియు పాకిస్థాన్ ప్రభుత్వాలు తీవ్రంగా ఖండించాయి. ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, తాము ఇరాన్‌కు ఎటువంటి చట్టవిరుద్ధమైన ఆయుధ మార్పిడికి సహకరించడం లేదని స్పష్టం చేశాయి. అంతర్జాతీయ వేదికలపై తమ ప్రతిష్టను దెబ్బతీసేందుకు మరియు ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచేందుకు ఇటువంటి అసత్య వార్తలను వ్యాప్తి చేస్తున్నారని రెండు దేశాల దౌత్యవర్గాలు మండిపడ్డాయి.

ట్రంప్ ఘాటు హెచ్చరిక:
ఈ పరిణామాలపై స్పందించిన 2

# తెలంగాణలో 'ఫ్యామిలీ సర్టిఫికెట్' జారీ ప్రక్రియ ప్రారంభం

హైదరాబాద్ బ్యూరో
తెలంగాణ రాష్ట్రంలో పౌర సేవలను ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం మరో సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అర్హులైన ప్రతి పౌరుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నేరుగా చేరేలా చూసేందుకు, అలాగే ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకతను పెంచేందుకు 'ఫ్యామిలీ సర్టిఫికెట్' (ఖీఎఅశ్రీఎ జవతీఅటఅఙ్ఖవ) జారీ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ నూతన విధానాన్ని అధికారికంగా వెల్లడించారు. పరిపాలనా సంస్కరణల్లో భాగంగా తీసుకువచ్చిన ఈ నిర్ణయం



గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
పరిపాలనను సులభతరం చేసే కీలక మైలురాయి:
ప్రభుత్వ పథకాలు, వివిధ రకాల అధికారిక అవసరాలు మరియు రాయితీలతో కూడిన పౌర సేవలు 4

# ఆగస్టు చివరి వారంలో 'ఇందిరమ్మ టవర్స్' తొలి విడత పనులు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి!

హైదరాబాద్ బ్యూరో
రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ టవర్స్' పథకం తొలి విడత గృహ నిర్మాణ పనులు ఆగస్టు చివరి వారంలో ప్రారంభం కానున్నాయి. అర్హులైన పేదలకు సకల సౌకర్యాలతో కూడిన పక్కా గృహాలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పథకానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ 4

# విదేశీ ఉద్యోగాల బాధ్యత 'టామ్‌కామ్'దే:

హైదరాబాద్ బ్యూరో
విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లే నిరుద్యోగులు, కార్మికులకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగ మేళాల నిర్వహణతో పాటు వారికి అవసరమైన పాస్‌పోర్టుల లభ్యత, ఆయా దేశాల్లో సురక్షితమైన ఉపాధి అవకాశాలు కల్పించే పూర్తి బాధ్యతను తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లే వారికి పాస్‌పోర్టులు ఇప్పించడంతో పాటు వారు వెళ్లే దేశాల్లోని మ్యాన్‌పవర్ కంపెనీలతో నేరుగా ఒప్పందాలను టామ్‌కామ్ ద్వారానే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి సచివాలయంలో కార్మిక, శక్తి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు ఉన్నతాధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు ఉపాధి కోసం గల్ఫ్, మధ్య ప్రాచ్య దేశాలకు వెళుతుంటారని, ఈ క్రమంలో సరైన మార్గదర్శకత్వం లేక దళారులు, ఏజెంట్ల చేతిలో చిక్కి తీవ్రంగా



మోసపోతూ ఇబ్బందులు పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.
ఇకపై అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలంటే విదేశీ కంపెనీలతో టామ్‌కామ్ నేరుగా ఒప్పందాలు చేసుకోవాలని సీఎం అభిప్రాయపడ్డారు. దీనివల్ల విదేశాలకు వెళ్లిన తెలంగాణ కార్మికులకు అక్కడ ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వ పరంగా దౌత్య మార్గాల్లో చర్చలు జరపడానికి, వారికి పూర్తి స్థాయి న్యాయం చేయడానికి వీలుంటుందని చెప్పారు. కార్మికులను విదేశాలకు తరలించే ఏజెంట్ల వివరాలను సమగ్రంగా సేకరించి, వారు పంపించే ప్రతి ఒక్క వ్యక్తి వివరాలను అధికారికంగా 2

# ఐపీఎస్ రంగనాథ్‌కు ఊహించని షాక్:

## హైడ్రా కమిషనర్ పదవి నుంచి వెంటనే తొలగించాలని హైకోర్టు సంచలన ఆదేశాలు

హైదరాబాద్ బ్యూరో
హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తుల పర్యవేక్షణ మరియు పరిరక్షణ సంస్థ (హైడ్రా) కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌కు తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అత్యంత తీవ్రమైన షాక్ ఇచ్చింది. న్యాయస్థానం ఇచ్చే ఉత్తర్వులను పదేపదే



ఉల్లంఘిస్తూ, రాజ్యాంగబద్ధమైన న్యాయవ్యవస్థ పట్ల తీవ్రమైన నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన తెలంగాణ హైకోర్టు, ఆయనను తక్షణమే హైడ్రా కమిషనర్ బాధ్యతల నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని (సీఎస్) ఆదేశించింది. వ్యక్తుల స్వీయ నిర్ణయాలు, ఇష్టారాజ్యంతో సాగే పాలన కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థలో కేవలం రాజ్యాంగబద్ధమైన చట్టపాలన మాత్రమే నడవాలని వ్యాఖ్యానించిన న్యాయస్థానం, ఈ సందర్భంగా రంగనాథ్ సమర్పించిన క్షమాపణ అఫిడవిట్‌ను తోసిపుచ్చడం 2




# పనిభారం కొండంత... వేతనం చుక్కంత!

నిర్మల్, జూలై 30 (తెలంగాణ వెన్నెల వాక్కు): గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి వెన్నెముకగా నిలుస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు అత్యల్ప వేతనాలతో, అధిక పనిభారంతో విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) పరిధిలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో దశాబ్దకాలానికి పైగా సేవలందిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత, తగిన వేతనాలు, పదోన్నతులు వంటి అంశాల్లో ఇప్పటికీ న్యాయం జరగలేదని వారు పేర్కొంటున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నప్పటికీ తమ సేవలకు తగిన గుర్తింపు లభించడం లేదని వాపోతున్నారు.

నిర్మల్ జిల్లాలోని 19 మండలాల పరిధిలో ఉన్న 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 106 ఉప ఆరోగ్య కేంద్రాల్లో సెకండ్ ఏఎన్ఎంలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి 5 వేల మంది జనాభాకు ఒక ఏఎన్ఎం ఉండాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఒక్కో ఏఎన్ఎం పరిధిలో 13 వేల నుంచి 15 వేల మంది వరకు ప్రజలకు సేవలు అందించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పనిభారం పలుమార్లు పెరిగి శారీరక, మానసిక ఒత్తిడి అధికమవుతోందని వారు చెబుతున్నారు.

గర్భిణులు, బాలింతల ఆరోగ్య పర్యవేక్షణ, నవజాత శిశువులు, ఐదేళ్లలోపు చిన్నారులకు టీకాల కార్యక్రమం, పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల గుర్తింపు, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు, అంటువ్యాధుల నివారణ, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం, గ్రామాల్లో ఆరోగ్య సర్వేలు నిర్వహించడం, అనుమానిత రోగులను గుర్తించి వైద్య పరీక్షలకు పంపించడం వంటి బాధ్యతలను సెకండ్ ఏఎన్ఎంలే నిర్వహిస్తున్నారు.

ఇంతటితో బాధ్యతలు ముగియడం లేదు. ప్రతి రోజు క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని రిజిస్టర్లలో నమోదు చేయడంతో పాటు వివిధ ఆన్‌లైన్ పోర్టళ్లలో డేటా నమోదు చేయాల్సి వస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, ప్రత్యేక వైద్య శిబిరాల్లో పాల్గొనడం, పరీక్షల సమయంలో విధులు నిర్వర్తించడం, ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం వంటి అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు.

ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి సమయంలో సెకండ్ ఏఎన్ఎంల సేవలు మరువలేనివని పలువురు గుర్తుచేస్తున్నారు. గ్రామ గ్రామాన తిరుగుతూ కరోనా లక్షణాలున్న వారిని గుర్తించడం, పరీక్షలు నిర్వహించడం, మందుల కిట్లు పంపిణీ చేయడం, హోం ఐసోలేషన్‌లో ఉన్నవారిని పర్యవేక్షించడం, వ్యాక్సినేషన్ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో వారు కీలక పాత్ర పోషించారు. తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహించినప్పటికీ ఇప్పటికీ ఉద్యోగ భద్రత కల్పించకపోవడం బాధాకరమని వారు అంటున్నారు.

పెరుగుతున్న ధరల నేపథ్యంలో ప్రస్తుతం అందుతున్న వేతనంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని సెకండ్ ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా సేవలందిస్తున్న తమను కాంట్రాక్ట్ ఉద్యోగులుగానే కొనసాగించడం సరికాదని, దీని వల్ల భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన నెలకొందని పేర్కొంటున్నారు.

గతంలో తమ సమస్యల పరిష్కారం కోసం పలు దఫాలుగా ధర్నాలు, నిరసనలు, సమ్మెలు నిర్వహించినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని సంఘం నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సుదీర్ఘ సేవలను పరిగణనలోకి తీసుకొని ఎలాంటి రాత పరీక్షలు నిర్వహించకుండా తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రతతో పాటు తగిన వేతనాలు, సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# రాజ్యాంగబద్ధంగా ఏకమైన భారత్!

## సంకేతాల గౌరవం కన్నా స్వచ్ఛంద దేశభక్తే మిన్న

**('వందేమాతరం' గేయానికి జాతీయ గీతంతో సమాన హోదా కల్పిస్తూ తెచ్చిన చట్టాన్ని అమలు చేయడంలో కఠిన శాసనాల కంటే సమన్వయ ధోరణి, సున్నితత్వమే అత్యంత అవసరం)**

జాతీయ గేయమైన 'వందేమాతరం' ఆలపించడాన్ని అవమానించినా లేదా దానికి ఏదైనా రకమైన విఘాతం కలిగించినా శిక్షార్హమైన నేరంగా పరిగణించే నూతన బిల్లు పార్లమెంటు ఆమోదం పొందడంతో, ఈ అమర గేయం అధికారికంగా జాతీయ గీతమైన 'జనగణమన'తో సమానమైన చట్టబద్ధ హోదాను సంతరించుకుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం సుదీర్ఘకాలంగా ముందుకు తీసుకెళ్తు_న్న సాంస్కృతిక జాతీయవాద ప్రచార ప్రక్రియలో ఇది మరొక కీలకమైన ఘట్టంగా నిలిచింది. ఆరు చరణాల జాతీయ గేయాన్ని ఆలపించడాన్ని విద్యాసంస్థలు మరియు వివిధ వేదికలపై తప్పనిసరి చేయడం, అలాగే ఈ గేయం ఆవిర్భవించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వైభవంగా వేడుకలను నిర్వహించడంతో ప్రారంభమైన ప్రభుత్వ చర్యలకు ఈ చట్ట సవరణ ఒక పరిపూర్ణ పరాకాష్ఠగా భావించవచ్చు. ఈ విధానపరమైన నిర్ణయాలను మద్దతుదారులు దేశంలో జాతీయవాదాన్ని, ఐక్యతా భావనను బలోపేతం చేసే చర్యగా కొనియాడగా; విమర్శకులు మరియు ప్రతిపక్షాలు మాత్రం రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చేసిన రాజకీయ వ్యూహంగా అభివర్ణించడం గమనార్హం.




ఈ నూతన శాసనం 'జాతీయ గౌరవానికి భంగ నివారణ చట్టం, 1971' కి సవరణలు ప్రతిపాదిస్తుంది. దీని ద్వారా మన జాతీయ పతాకం, భారత రాజ్యాంగం మరియు జాతీయ గీతంతో పాటు జాతీయ గేయాన్ని కూడా అవమానించడం లేదా దాని పట్ల అనాదరణ చూపడాన్ని క్రిమినల్ నేరంగా మారుస్తారు. ఈ చట్ట నిబంధనల ఉల్లంఘనకు పాల్పడే వారికి మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించేందుకు అవకాశాలు కల్పించారు. 1870వ దశకంలో బంకించంద్ర ఛటర్జీ సంస్కృత మిశ్రిత బెంగాలీ భాషలో రచించిన ఈ గీతం, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో లక్షలాది మంది పోరాటయోధులకు మాతృభూమిని కీర్తించడానికి ఒక గొప్ప ఉద్వేగపూరిత మంత్రంగా ఉపయోగపడింది. తదనంతరం 1950లో ఈ గేయం యొక్క మొదటి రెండు చరణాలను స్వతంత్ర భారతదేశ జాతీయ గేయంగా రాజ్యాంగ పరిషత్ స్వీకరించింది. అటువంటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న గేయానికి ఇప్పుడు లభించిన ఈ చట్టబద్ధ హోదా ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది.

?ఏదైనా ఒక ఆధునిక దేశ నిర్మాణంలోను, జాతి పునర్నిర్మాణ ప్రక్రియలోనూ పౌరులలో ఉండే భాగస్వామ్య భావన మరియు దేశభక్తి అత్యంత కీలకమైన భూమికను పోషిస్తాయి. అయితే వలసపాలన యొక్క సంకెళ్లను తెంచుకుని, ఎందరో విదేశీ విశ్లేషకులు సందేహించినప్పటికీ ప్రజాస్వామ్య వ్యవస్థగా నిలబడగలిగిన భారతదేశం వంటి సువిశాల దేశంలో దేశభక్తికి, జాతీయవాదానికి ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. ఎందుకంటే వైవిధ్యమైన ప్రాంతాలు, విభిన్న భాషలు, సంక్లిష్టమైన భౌగోళిక పరిస్థితులు, వైవిధ్యభరిత చరిత్రలు, ఆహార అలవాట్లు, దుస్తులు మరియు వాతావరణ వ్యత్యాసాలు కలిగిన ఈ అద్భుతమైన దేశాన్ని అంతర్గతంగా ఏకం చేసే దారమే ఈ సహజమైన దేశభక్తి. సగటు భారతీయ పౌరుని పట్టుదల, దేశం పట్ల ఉన్న నిస్వార్థ ప్రేమ వల్లే ఈ సమాఖ్య ఐక్యత తరతరాలుగా వర్ధిల్లుతోంది. మన పౌరులు తరచూ తమ వ్యక్తిగత, ప్రాంతీయ ప్రయోజనాలను పక్కనబెట్టి, ఎలాంటి ప్రభుత్వ ఒత్తిడి లేదా బలవంతం లేకుండానే జాతీయ సేవ కోసం ముందుకు వచ్చారనేది చారిత్రక సత్యం.

బ్రిటిష్‌వారితో వీధుల్లో నేరుగా పోరాడి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన నాటి తరం నుండి, నేడు ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం నిరసనలు తెలిపే నేటి యువతరం వరకు---దేశభక్తి, మెరుగైన భారతదేశంపై నమ్మకం అనేది పౌరుల అంతరాత్మ నుండి సహజంగానే ప్రవహించాయి. జాతీయ చిహ్నాల గౌరవానికి కావాలని భంగం కలిగించే అసాంఘిక శక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి పరిమిత స్థాయిలో శాసనాలు అవసరమే అనడంలో సందేహం లేదు. అయితే, భారతదేశ చరిత్రను పరిశీలిస్తే ఇక్కడి ప్రజల దేశభక్తిని చాటుకోవడానికి ఎప్పుడూ పోలీసుల లాఠీగానీ, ప్రభుత్వ నిర్బంధాలుగానీ, చట్టపు బెదిరింపులుగానీ అవసరం పడలేదు. స్వచ్ఛందంగా ఉత్పన్నమయ్యే దేశభక్తే శాశ్వతమైనది. కాబట్టి, ఈ కొత్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసే క్రమంలో పౌరులపై అధికారిక కఠినత్వాన్ని ప్రదర్శించడం కంటే, వైవిధ్యాన్ని గౌరవిస్తూ సమన్వయపూర్వక సున్నితమైన ధోరణిని అవలంబించడమే రాజ్యాంగ స్ఫూర్తికి నిజమైన అర్థం.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

## కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు: ఐదేళ్లు 'పీఎం కిసాన్' పొడిగింపు.. 'సూర్య సరోవర్' యోజనకు ఆమోదం!

అందనుంది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు ఈ పథకాన్ని పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లకు గాను ఏకంగా రూ. 3.15 లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూరనుంది. రైతుల ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడం, ఆర్థిక స్వావలంబన కల్పించడంలో ఈ నిర్ణయం మైలురాయిగా నిలవనుంది.

'పీఎం సూర్య సరోవర్ యోజన'కు క్యాబినెట్ ఆమోదం

హరిత ఇంధనం (గ్రీన్ ఎనర్జీ) ఉత్పాదనలో భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు 'ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనా' (రావీ-రూళ్) అనే నూతన పథకానికి క్యాబినెట్ శ్రీకారం చుట్టింది. దేశంలో నీటిపై తేలియాడే (ఫ్లోటింగ్) సౌర విద్యుత్ సామర్థ్యాన్ని పెంచడం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ పథకం అమలు కోసం కేంద్రం రూ. 5,070 కోట్ల నిధులను మంజూరు చేసింది. దీని కింద దేశంలోని వివిధ జలాశయాలు, డ్యామ్‌లు, సరస్సుల నీటి ఉపరితలంపై మొత్తం 5,000 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను నెలకొల్పుతారు. వీటితో పాటు రాత్రి వేళల్లో కూడా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌లను (దీజుూూ) ఏర్పాటు చేస్తారు. భూసేకరణ అవసరం లేకుండా, నీటి ఆవిరిని తగ్గిస్తూ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే బహుళ ప్రయోజన పథకంగా 'సూర్య సరోవర్' నిలవనుంది.

'ఖేలో ఇండియా'కు భారీ కేటాయింపులు

క్రీడారంగంలో భారత్ ప్రాభవాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటేందుకు, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రాచుర్యం పొందిన 'ఖేలో ఇండియా' పథకానికి క్యాబినెట్ ఊహించని రీతిలో భారీ నిధులను ఆమోదించింది. ఈ పథకం తదుపరి దశ అమలు కోసం రూ. 36,441 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో దేశవ్యాప్తంగా ఉన్న క్రీడా మౌలిక వసతులను ఆధునీకరించడం, అథ్లెట్లకు ప్రపంచస్థాయి శిక్షణను అందుబాటులోకి తేవడం, ఒలింపిక్స్ వంటి ప్రతిష్టాత్మక పోటీలకు భారత క్రీడాకారులను సిద్ధం చేయడం వంటి కీలక చర్యలు చేపడతారు.

'సముద్ర మంథన్' పథకం ద్వారా ఇంధన భద్రత

ఇంధన రంగంలో విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించే వ్యూహాత్మక ఆలోచనతో 'సముద్ర మంథన్' అనే జాతీయ ఆఫ్‌షోర్ ఎక్స్‌ప్లోరేషన్ పథకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం రూ. 84,084 కోట్ల నిధులను వెచ్చించనున్నారు. మన దేశ సముద్ర జలాల్లో ఉన్న చమురు, సహజ వాయువుల నిల్వలను ఆధునిక సాంకేతికతతో అన్వేషించడం మరియు వెలికితీయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఇది భారత్‌కు ఇంధన భద్రతను అందించడమే కాకుండా వేలాది మందికి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.

సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని, ముఖ్యంగా రైతులు, యువత మరియు ఇంధన రంగాన్ని బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ సమగ్ర వికాసానికి ఎంతగానో దోహదపడతాయని నిపుణులు కొనియాడుతున్నారు.

## ఇరాన్‌కు చైనా క్షిపణుల రవాణా ప్రచారం.. స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తనకు వ్యక్తిగతంగా హామీ ఇచ్చారని, ఇరాన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయుధాలను సరఫరా చేయబోమని స్పష్టం చేశారని ట్రంప్ తెలిపారు.

ఒకవేళ చైనా గానీ, రష్యా గానీ తమ హామీలను ఉల్లంఘించి ఇరాన్‌కు మిలిటరీ సహాయం అందించినట్లు తేలితే.. వారు తీవ్రమైన పరిణామాలనుదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరించారు. అగ్రరాజ్యాల మధ్య ఉన్న దౌత్య సంబంధాలపై ఇది కోలుకోలేని దెబ్బతీస్తుందని, అమెరికా ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వీఱుసుత్రీవ ఝుఖర్ ప్రాంతంలో శాంతిభద్రతల దృష్ట్యా ఇరాన్‌కు అధునాతన ఆయుధాలు చేరకుండా నిరోధించడమే తమ ప్రాధాన్యత అని అమెరికా యంత్రాంగం పేర్కొంది.

## విదేశీ ఉద్యోగాల బాధ్యత 'టామ్‌కామ్'దే:

నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా ఈ మొత్తం వ్యవహారాల పర్యవేక్షణకు, విదేశీ సంస్థలతో సమర్థవంతంగా వ్యవహరించడానికి టామ్‌కామ్‌కు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని సీఎం ప్రకటించారు. విదేశాలకు వెళ్లే వారికి కేవలం సాధారణ పనుల్లోనే కాకుండా లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లోనూ నాణ్యమైన శిక్షణ ఇప్పించాలని సూచించారు.

?రాష్ట్రంలోని యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు అందించేందుకు యాంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అవసరమైన రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. విదేశాల్లో సులభంగా ఉద్యోగాలు పొందేందుకు భాషా ప్రావీణ్యం ఎంతో ముఖ్యమని భావించిన సీఎం, స్కిల్ యూనివర్సిటీలో జర్మన్, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితర విదేశీ భాషలు నేర్చుకునేందుకు వీలుగా ఒక ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలని ఆదేశించారు. ఈ విదేశీ భాషలను నేర్పించేందుకు స్థానికంగా ఆయా భాషల్లో పట్టున్న నిపుణులతో పాటు, అవసరమైతే సదరు దేశాలకు చెందిన శిక్షకులను రప్పించాలని స్పష్టం చేశారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇస్తున్న తరహాలోనే, బ్లూ కాలర్ ఉద్యోగాల కోసం శిక్షణ పొందే పేద యువత అందరికీ స్కాలర్‌షిప్‌లు అందించే అంశంపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఎస్పీ ఆదేశంతో గంట వ్యవధిలో ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఆచూకీ ఛేదన!

- ఆత్మహత్య చేసుకుంటానని డయల్ 100 కాల్ చేసిన నిమిషాల్లోనే స్పందించిన పోలీసులు
- రైలు మెసేజ్ ఆధారంగా నాందేడ్ లో విద్యార్థిని సురక్షితంగా పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగింత

బాసర, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు):
బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో (ఆర్జీయూకేటీ) చదువుతున్న ఒక విద్యార్థి అవుట్ పాస్ తీసుకుని బయటకు వెళ్లి, రైల్వే స్టేషన్ వద్ద నుండి తల్లిదండ్రులకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పిన సంచలనాత్మక ఘటనను బాసర పోలీసులు కేవలం గంట వ్యవధిలోనే ఛేదించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు బాధితుడి బంధువు 'డయల్ 100' ద్వారా సమాచారం అందించగా, నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల తక్షణమే స్పందించి ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. ఆర్పీఎఫ్, జీఆర్పీ సాయంతో నాందేడ్ లో పట్టుకున్న పోలీసులు:భైంసా ఏఎస్పీ పర్యవేక్షణలో ముధోల్ సీఐ రవీందర్ నాయక్, బాసర ఎస్‌హెచ్‌ఓ దీపక్ సిబ్బందితో కలిసి రైల్వే స్టేషన్ వద్ద వెతకగా విద్యార్థి మొబైల్ ఫోన్ లభించింది. ఫోన్‌లోని మెసేజ్‌లను పరిశీలించగా కాచిగూడ-నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలులో బెర్త్ బుక్ చేసుకున్నట్లు ఆధారాలు లభించాయి. తక్షణమే స్పందించిన బాసర పోలీసులు నిజామాబాద్, నాందేడ్ ఆర్‌పీఎఫ్, జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించి అలర్ట్ చేశారు. రైలు నాందేడ్ స్టేషన్ చేరగానే విద్యార్థిని సురక్షితంగా అదుపులోకి తీసుకుని బాసర పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. చాకచక్యంగా వ్యవహరించిన అధికారులను ఎస్పీ అభినందించారు.

# మోకాళ్ల లోతు వాగు దాటి.. మల్కాపూర్ గిరిజన గూడేనికి శ్రీహరి రావు పరామర్శ

మామడ, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు):



మామడ మండలం తోటిగూడ పంచాయతీ పరిధిలోని మల్కాపూర్ ఆదివాసీ గిరిజన గూడెం నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరి రావు శుక్రవారం సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గూడేనికి చెందిన సీడం గంగుబాయి ఇల్లు కూలిపోవడంతో విషయం తెలిసిన శ్రీహరి రావు ఐదు కిలోమీటర్లు కాలినడకన మోకాళ్ల లోతు నీటి వాగులు, ఒర్రెలు దాటి మల్కాపూర్ కు చేరుకున్నారు. బాధితురాలు గంగుబాయిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

11 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం:
గిరిజన గూడెంలోని 11 పేద కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఇంది రమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని, గూడేనికి త్రీఫేస్ విద్యుత్ లైన్ వేయించేలా కలెక్టర్ తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. తమ గూడేనికి వచ్చి ధైర్యం చెప్పిన తొలి నాయకుడు శ్రీహరి రావు అని గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తోటిగూడ సర్పంచ్ మోతీబాయి, గాయిద్‌పల్లి సర్పంచ్ సోనియా, వాస్తాపూర్ సర్పంచ్ భూమ్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంతోష్ పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సేవలు సమాజానికి ఆదర్శం: ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

- జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు సన్మానం
- సుదీర్ఘ కాలం విశిష్ట సేవలందించిన నరసయ్య, తారాచంద్, గంగాధర్, శంకర్ లకు సత్కారం

నిర్మల్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు):




ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కొరకు అంకితభావంతో పనిచేసే పోలీసు ఉద్యోగం కేవలం వృత్తి మాత్రమే కాదని, సమాజానికి అందించే అత్యున్నత సేవ అని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల కొనియాడారు. నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో (డీపీఓ) శుక్రవారం పోలీసు శాఖలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వివిధ స్థాయిల పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

సమాజానికి మార్గదర్శకులుగా కొనసాగాలి:
శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో విశేష సేవలు అందించిన డీఎస్‌బీ ఎస్ఐ ఎం. నరసయ్య, నిర్మల్ టౌన్ ఏఎస్ఐ ఎం. తారాచంద్, బాసర ఏఎస్ఐ వై. గంగాధర్, లక్ష్మణచాందా హెడ్ కానిస్టేబుల్ ఎల్. శంకర్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేశారు. పదవీ విరమణ అనేది ప్రభుత్వ విధులకు మాత్రమే ముగింపు అని, సమాజ సేవలో తమ అనుభవాన్ని పంచుతూ కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యూనుస్ అలీ, డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య పాల్గొన్నారు.

# పూర్తి స్థాయి విచారణ లేకుండా సస్పెన్షన్లు ఎందుకు?: ముధోల్ సీహెచ్‌సీ వైద్యులు

ముధోల్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు):




బాన్సువాడ ఏరియా ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్ శుభ్రత ఆరోపణల నేపథ్యంలో ఒక వైద్యుడితో పాటు ఇద్దరు నర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని ముధోల్ సీహెచ్‌సీ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో తీవ్రంగా నిరసించారు.

ఎలాంటి శాస్త్రీయ పరిశీలన, పూర్తి స్థాయి విచారణ జరపకుండా సిబ్బందిపై చర్యలు తీసుకోవడం భావ్యం కాదన్నారు. తక్షణమే ఆ సస్పెన్షన్ ఉత్తర్వులను ఉపసంహరించి నిష్పాక్షిక విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముధోల్ సీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తొండాల అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఉచిత దుస్తులు పంపిణీ

తానూర్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు):
తానూర్ మండలం తొండాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నిర్వాహకులు చిన్నారులకు బట్టలు అందజేసి మాట్లాడారు. పిల్లల సమగ్ర ఎదుగుదలకు పోషకాహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారాన్ని పిల్లలకు, గర్భిణీలకు క్రమం తప్పకుండా అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గర్భిణులు పాల్గొన్నారు.



# నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 'పోలీస్ యాక్ట్ సెక్షన్-30' అమలు!

- ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలు నిర్వహించకూడదు
- సామాజిక మాధ్యమాల్లో వదంతులు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు: ఎస్పీ జానకి షర్మిల హెచ్చరిక

నిర్మల్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు):
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 'పోలీస్ యాక్ట్ సెక్షన్-30' అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. నెల రోజుల పాటు అమలులో ఉండే ఈ నిబంధనల ప్రకారం పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లాలో ఎలాంటి ర్యాలీలు, ధర్నాలు, ఊరేగింపులు, బహిరంగ సభలు లేదా ఎక్కువ మంది గుమిగూడే కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు.

సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా:
శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టేలా, వదంతులు వ్యాప్తి చేసేలా పోస్టులు లేదా వీడియోలు పెడితే చట్టపరంగా జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.




ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు ముందస్తు అనుమతులు పొందిన తర్వాతే సభలు జరుపుకోవాలని, పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అష్ట గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్‌లో పారిశుధ్య పనుల తనిఖీ

ముధోల్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు):
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముధోల్ మండలం అష్ట గ్రామంలోని ప్రభుత్వ హెల్త్ సబ్ సెంటర్‌లో శుక్రవారం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య పనులను మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) శివకుమార్ నేరుగా పరిశీలించారు. సబ్ సెంటర్ ప్రాంగణంలో నిలిచిన చెత్తను, మురుగు నీటిని పంచాయతీ సిబ్బందితో తొలగింపజేశారు.

వర్షాకాలంలో వ్యాధులు వ్యాపించకుండా ఆసుపత్రుల వద్ద శుభ్రత పాటించాలన్నారు. వైద్యం కోసం వచ్చే రోగులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. పరిశీలనలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.



# ముధోల్ అంగన్వాడీ కేంద్రంలో పాము కలకలం: తప్పిన ముప్పు

ముధోల్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు):
ముధోల్ మండల కేంద్రంలోని ఒక అంగన్వాడీ కేంద్రం బాత్రూంలో శుక్రవారం ఉదయం పాము కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఉదయం బాత్రూం శుభ్రం చేయడానికి వెళ్లిన ఆయమ్మ బకెట్ కింద ఉన్న పామును గమనించి బిగ్గరగా కేకలు వేయడంతో పరిసర ప్రాంతాల ప్రజలు అక్కడికి చేరుకున్నారు.

స్థానికులు వెంటనే బాత్రూంలోకి వెళ్లి బకెట్ కింద ఉన్న పామును బయటకు తీసి చంపివేశారు. ఆ సమయానికి చిన్నారులు ఇంకా అంగన్వాడీ కేంద్రానికి చేరుకోకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. వర్షాకాలం దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాల పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని అధికారులు ఆయా సిబ్బందికి ఆదేశించారు.



# ఉపాధ్యాయుడు సాయగౌడ్ దంపతులకు ఘన పదవీ విరమణ సన్మానం

ముధోల్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు):



ముధోల్ మండలం మచ్కల్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా సేవలు అందించి పదవీ విరమణ పొందిన బోల్గాం సాయగౌడ్, కళావతి దంపతుల షష్టిపూర్తి సన్మాన మహోత్సవం శుక్రవారం బడి ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

సమాజ నిర్మాణంలో, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యా యుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే కొనియాడారు. విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో గడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




నిర్మల్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు): ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యాన్ని నిల్వ ఉంచి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని నిలిపివేస్తున్న రైస్ మిల్లులపై ఇకపై ఎలాంటి ఉపేక్ష ఉండబోదని ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల ఇన్‌ఛార్జ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, ఎఫ్‌సీఐ ప్రతినిధులు, జిల్లా యంత్రాంగంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, బియ్యం రికవరీ విషయంలో ఇకపై రాజీ లేదని తేల్చిచెప్పారు.




సమీక్షలో జిల్లా పౌరసరఫరాల అధికారి వివరాలు వెల్లడించగా, యాసంగి సీజన్‌లో సేకరించిన ధాన్యానికి సంబంధించి ఎఫ్‌సీఐ నుంచి 23,972 మెట్రిక్ టన్నుల ఉడకబెట్టిన బియ్యం, 24,383 మెట్రిక్ టన్నుల పచ్చిబియ్యం కేటాయింపులు వచ్చినట్లు తెలిపారు. మొత్తం 48,359 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని నిర్ణీత గడువులోగా ఎఫ్‌సీఐకి అందించాల్సి ఉందని అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా స్పందించిన సుదర్శన్ రెడ్డి, "నో ఎక్స్‌క్యూజ్... వేల కోట్లు లూటీ చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన బియ్యం, డబ్బులు వెంటనే రికవరీ చేయండి. అవసరమైతే రైస్ మిల్లుల ఆస్తులు అటాచ్ చేయండి. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి వెనుకాడొద్దు" అంటూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

గత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 1,13,495 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.270 కోట్ల వ్యయంతో ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు సమావేశంలో వెల్లడైంది. అయితే కొంతమంది మిల్లర్లు ఇప్పటికీ ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అధికారులు వివరించగా, దీనిపై సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

"మీటింగ్‌లు పెట్టడం కాదు... ఫలితం కనిపించాలి. నాలుగు సమావేశాలు పెట్టామని చెప్పడం వల్ల ఉపయోగం లేదు. ప్రభుత్వ బకాయిలు వెంటనే వసూలు చేయాలి. చెల్లించని వారి బ్యాంకు గ్యారెంటీలు, ఆస్తులపై చర్యలు తీసుకోండి. అవసరమైతే కేసులు నమోదు చేయండి. చర్యలు తీసుకోకపోతే సంబంధిత అధికారులపైనా బాధ్యత ఉంటుంది" అని హెచ్చరించారు.

ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి సకాలంలో చెల్లింపులు చేస్తోందని, కానీ మిల్లర్ల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ నిధులు నిలిచిపోతున్నాయని అన్నారు. "రైతులకు చెల్లింపులు చేయాలి... ప్రభుత్వానికి కూడా నిధులు అవసరం. ప్రజాధనాన్ని ఎవరూ బందీ చేయడానికి అవకాశం ఇవ్వొద్దు" అని స్పష్టం చేశారు.

ఎఫ్‌సీఐ గోదాముల్లో స్థలాభావం, హమాలీల కొరత వంటి కారణాలు చెప్పి ఆలస్యం చేయొద్దని సూచించిన ఆయన, అవసరమైతే ఇతర గోదాములను వినియోగించుకోవాలని, బియ్యం తరలింపును వేగవంతం చేయాలని ఆదేశించారు. రికవరీ పూర్తయ్యే వం-కు ప్రతిరోజూ పర్యవేక్షణ కొనసాగించాలని, డిఫాల్ట్ మిల్లుల జాబితాను సిద్ధం చేసి ఒక్కొక్క కేసును ప్రత్యేకంగా పరిశీలించాలని సూచి ంచారు.

సమావేశంలో రోడ్ల అభివృద్ధి పనుల పైనా ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్త రోడ్ల నిర్మాణం కంటే ప్రస్తుతం ఉన్న రోడ్లను బలోపేతం చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు కనీసం 10 నుంచి 15 సంవత్సరాలు ఉపయోగపడే నాణ్యమైన రోడ్లు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నాసిరకం పనుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా జాగ్రత్త పడాలని, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, జిల్లా పౌరసరఫరాల అధికారి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, ఎఫ్‌సీఐ అధికారులు, ఆర్ అండ్ బీ, పీఆర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 'ఫ్యామిలీ సర్టిఫికెట్' జారీ ప్రక్రియ ప్రారంభం

పొందడానికి ఈ ఫ్యామిలీ సర్టిఫికెట్ ఎంతోగానో ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో ప్రభుత్వ శాఖల నుంచి సర్టిఫికెట్లు లేదా పథకాల లబ్ధి పొందేందుకు ప్రజలు ప్రతిసారీ తమ కుటుంబ వివరాలను నిరూపించుకోవడానికి అనేక రకాల ఆధార పత్రాలను (రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు మొదలైనవి) సమర్పించాల్సి వచ్చేది. ఇది ప్రజలకు శ్రమతో కూడుకున్న పని కావడమే కాకుండా, అధికారుల పరిశీలనకు కూడా తీవ్ర సమయం పట్టేది. ఇకపై ఆ అవసరం లేకుండా ఈ ఒక్క 'ఫ్యామిలీ సర్టిఫికెట్' సమర్పిస్తే సరిపోయేలా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను రూపొందించింది.

ఈ సర్టిఫికెట్ పొందడానికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా క్షేత్రస్థాయిలో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. అర్హులైన పౌరులు తమ పరిధిలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయాలు (వీ=ూ ాటటఱషెవం), అలాగే రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న 'మీసేవ' (వీవవంవఋ) కేంద్రాల ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. డిజిటల్ విధానంలో ఈ దరఖాస్తులను వేగంగా పరిశీలించి, త్వరితగతిన ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేసేలా రెవెన్యూ యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

సమగ్ర సమాచారం.. కచ్చితమైన వివరాలు:

నూతనంగా అందిస్తున్న ఈ ఫ్యామిలీ సర్టిఫికెట్‌లో సదరు కుటుంబంలోని సభ్యుల పేర్లు, వారి వయస్సు, కుటుంబ యజమానితో ఉన్న రక్తసంబంధాలు మరియు ఇతర ముఖ్యమైన వివరాలు అత్యంత పారదర్శకంగా నమోదవుతాయి. ఈ రికార్డులు డిజిటల్ రూపంలో భద్రపరచబడటం వల్ల నకిలీ ధ్రువీకరణ పత్రాల వినియోగానికి మరియు అక్రమాలకు శాశ్వతంగా చెక్ పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా, నిజమైన అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి, సంక్షేమ పథకాలు నేరుగా వారికే అందేలా చూసేందుకు ఈ విధానం ఒక బలమైన ప్రామాణికంగా నిలుస్తుంది.

వివిధ సంక్షేమ పథకాల అమల్లో, విద్య మరియు ఉద్యోగ రంగాలు, ఆస్తి బదిలీలు, అలాగే ప్రభుత్వ పరిపాలనలోని అన్ని రకాల అవసరాలకు ఈ ఫ్యామిలీ సర్టిఫికెట్ ఒకే ప్రామాణిక పత్రంగా చెల్లుబాటు అవుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సర్టిఫికెట్ విధానం అందుబాటులోకి రావడం వల్ల సాధారణ ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం తప్పడమే కాకుండా, ప్రభుత్వ సేవల్లో జాప్యం పూర్తిగా తగ్గుతుందని, ప్రజల సమయం మరియు ధనం ఆదా అవుతాయని రవాణా మరియు రెవెన్యూ నిపుణులు కొనియాడుతున్నారు.

## ఆగస్టు చివరి వారంలో 'ఇందిరమ్మ టవర్స్' తొలి విడత పనులు

మహానగరం సహా హెచ్ఎమ్‌డీఏ (ఎవీణూా) పరిధిలో మొత్తం లక్ష ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన వెల్లడించారు. నిరుపేద కుటుంబాలకు నగరం నడిబొడ్డున ఆధునిక వసతులతో కూడిన నివాసాలను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు వేగవంతం చేశామని తెలిపారు. హెచ్ఎమ్‌డీఏ పరిధిలో చేపట్టనున్న ఈ భారీ గృహ నిర్మాణ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో 16 నియోజకవర్గాలను ఎంపిక చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ 16 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పున మొత్తం 8 వేల ఇళ్ల నిర్మాణాన్ని మొదటి విడతలో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఈ 16 నియోజకవర్గాలతో పాటు మరో నాలుగు నియోజకవర్గాల్లో కూడా ఇళ్ల నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ స్థలాల గుర్తింపు ప్రక్రియను అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని వివరించారు. దశలవారీగా ఈ పథకాన్ని మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తూ లక్ష ఇళ్ల లక్ష్యాన్ని నిర్దేశిత సమయంలోగా చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

పేదలకు స్థలంలో ఉచితంగా అన్‌డివైడెడ్ షేర్:హైదరాబాద్‌లోని అభివృద్ధి చెందిన కీలక ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు గౌరవప్రదమైన మరియు సురక్షితమైన నివాస వసతిని కల్పించడమే తమ ప్రభుత్వ ప్రాథమిక ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెందిన విలువైన స్థలాల్లోనే ఈ బహుళ అంతస్తుల 'ఇందిరమ్మ టవర్స్'ను నిర్మిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా, ఇందులో లబ్ధిదారులుగా ఎంపికైన ప్రతి పేద కుటుంబానికి దాదాపు 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ (ఖఋూ) భూమిని పూర్తిగా ఉచితంగా వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసి అందిస్తామని సంచలన ప్రకటన చేశారు. చారిత్రాత్మక ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో ఉన్న విలువైన స్థలంలో కూడా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు.ఆగస్టు 10 ఆఖరి తేదీ.. గడువు పెంపు లేదు:ఇందిరమ్మ టవర్స్ పథకం కింద ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం నిర్దేశించిన గడువుపై మంత్రి స్పష్టతనిచ్చారు. దరఖాస్తు చేసుకునేందుకు ఇచ్చిన సమయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. అర్హులైన నిరుపేదలు, నివాసం లేని కుటుంబాలు ఆగస్టు 10వ తేదీ లోపు తప్పనిసరిగా తమ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పారదర్శకమైన విధానంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి, రికార్డు సమయంలో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి పేదలకు అందజేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు.

## ఆగస్టు 10న జైల్ భరోను జయప్రదం చేయాలి: కార్మిక, రైతు సంఘాల పిలుపు



దిలావర్‌పూర్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు): కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో చేపట్టే 'జైల్ భరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం దిలావర్‌పూర్ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మి క, రైతు సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశా రు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి, ఉపాధ్యక్షుడు సుంచుల నారాయణ, మండల అధ్యక్షుడు బరుకుంట గంగారం, కార్యదర్శి షేక్ అబ్బాస్ పాల్గొన్నారు.విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం రైతు లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరా రు. ఆగస్టు 10న జరిగే నిరసన కార్యక్రమాలకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## దిలావర్‌పూర్ పీహెచ్‌సీలో ప్రత్యేక పారిశుధ్య పనులు, డ్రై డే నిర్వహణ



దిలావర్‌పూర్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు): జిల్లా అధికారుల ఆదేశాల మేరకు దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్‌సీ), గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య పనులు, డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) నేరుగా పాల్గొని పనులను పర్యవేక్షిం చారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబ లకుండా ఆసుపత్రి పరిసరాలను, గ్రామ వీధు లను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచిం చారు. ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా ఎప్ప టికప్పుడు తొలగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.

## గురుకులాలు, వసతి గృహాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి



నిర్మల్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు): గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన జిల్లా వైద్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) రాజేందర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి విజ్ఞప్తి చేశారు.స్పందించిన డీఎంహెచ్ఓ రాజేందర్ మాట్లాడుతూ, వర్షాల ప్రభావిత ప్రాంతాల్లోని ప్రతి వసతి గృహం మరియు గురుకుల పాఠశాలలో ప్రత్యేక వైద్య బృందాలతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బాలల అక్రమ రవాణా నిర్మూలనకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు: శరత్ కుమార్




నిర్మల్, జూలై 31 (తెలంగాణ వెన్నెల వాక్కు): ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లాలో బాలల అక్రమ రవాణా నిర్మూలనకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు విజన్ స్వచ్ఛంద సంస్థ జిల్లా సమన్వయకర్త శరత్ కుమార్ తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.జిల్లాలోని గ్రామాలు, పాఠశాలలు, ప్రజా ప్రదేశా ల్లో సదస్సులు నిర్వహించి బాలల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థపై ప్రజల్లో చైతన్యం తెస్తామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేసి పిల్లలు చదువుకునేలా చూస్తామన్నారు. అనుమానాస్పద ఘటనలు గమనిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కమ్యూనిటీ వర్కర్లు హారిక, రజిత, జరీనా బేగం పాల్గొన్నారు.

OWNED AND EDITED BY VENKAGARI BHUMIAIAH, H. NO. 1-2, NEW LOLAM VILLAGE, DILWALPUR MANDAL, NIRMAL, TELANGANA-504306, PUBLISHED BY YOGESH KUMAR D, H. NO. 3-167, DILAWARPUR VILLAGE & MANDAL, NIRMAL, TELANGANA-504306, PRINTER MOHAMMAD ABDUL RAHEMAN PRINTED AT MMI PRINTING PRESS 1-227/A, HIGHWAY ROAD, KONDAPALLE REBBANA, KONARAM BHEEM, ASIFABAD, MANCHERIAL, TELANGANA-504292, PUBLISHED AT H. NO. 1-2, NEW LOLAM VILLAGE, DILAWARPUR MANDAL, NIRMAL, TELANGANA-504306, EDITOR: BDT VENKAGARI BHUMIAIAH, PRGI REGISTRATION NUMBER TG-TEL/25/A0871, CELL: 9848568953, MAIL ID: telanganavennelawakku@gmail.com